# రచయిత్రి-అభిమానులూ

రచయిత్రి లక్ష్మీదేవి, వేసవికాలమేమో కొంత బద్ధకంగా నిద్రలేచేరు. వాచీ చూసుకుంటే నాలుగున్నరయింది. అదరాబాదరా లేచి ఇంటి వెనుక పంపుకేసివెళ్ళి ముఖం కడుక్కుంటూ ప్రశ్నించుకుంది-"ఇవ్వాళ దర్శనంకోసం వచ్చే వాళ్లెవరెవరయి వుంటారు?" అని.

రచయిత్రి లక్ష్మీదేవికి విసుగు పుట్టింది వాళ్ళవరసచూసి, పొద్దుటే అనిలేదు, మిట్ట మధ్యాహ్నం అని లేదు, రాత్రని అంత కన్నాలేదు. తనేమన్నా జాతరలో దేవతా విగ్రహమా, అందరూ వచ్చి ఇష్టం వచ్చినప్పుడు చూసిపోవడానికి! అందుకని సాయంత్రం అయిదు గంటలనుంచి ఏడు గంటలవరకు మాత్రమే విజిటర్సుకు అమ్మాయి కనబడుతుందని వచ్చిన వాళ్ళకల్లా తల్లిని చెప్పమంది. అయినా రెండు నెలల అతిప్రయత్నం మీదకాని, అభిమాన జనం దారిన పడలేదు.

రచయిత్రి ముఖం సబ్బుతో కడుగుకుంది. రచయిత్రి అద్దంముందుకూర్చుంది. రచయిత్రి తల దువ్వుకుంది. రచయిత్రి వాళ్ళమ్మగారు ముడిచిన మల్లెపూదండ పెట్టుకుంది రచయిత్రి కాటుక పెట్టుకుంది. రచయిత్రి చీర మార్చుకుంది. రచయిత్రి నిలువుటద్దం ముందు నుంచుని ఒకసారి చూసుకున్నారు. రచయిత్రి కాస్త రేగిందనిపించిన తలను దువ్వెనతో సర్దుకున్నారు.

"రచయితలాగా కాకుండా, రచయిత్రికి కాస్త గ్లామర్ కూడా వుండాలి. లేకపోతే ఏమిటీ ఏడ్రాసి మనిషి అనుకోగలరు" అనుకొంది మనసులో రచయిత అనుకోగానే పరంధామయ్య జ్ఞాపకంవచ్చేడు. దువ్వుకోని జుట్టూ, మూతివేపు తడసి నానినసిగిరెట్టూ, పస్తులున్నట్టుండే పీక్కుపోయిన ముఖమూ పసుప్పచ్చబడినసన్నబడ్డ చేతివేళ్ళూ, లాల్చీ పైజామా, ఉంగటం వూడుతున్న చెప్పులూ —రచయిత్రి వొళ్ళు గగుర్పాటు చెందింది అతను గుర్తుకు వస్తోంటే.

"పూర్ ఫెల్లో" అంది అప్రయత్నంగా.

రచయిత్రి స్నోరాసుకుని, పౌడరు అంటించుకుని, బొట్టుపెట్టుకుని, భవిష్యత్తులో పోనున్న వేశాన్ని వూహించి తబ్బుకుని నవ్వుకుంది.

"అమ్మాయ్ ఎక్కడున్నావ్, అప్పుడే అయిదూ పదినిమిషాలయింది. ఎవరో నీకోసం వచ్చి, హాల్లో కూర్చున్నారు. కారేసు కొచ్చారు. తెములు" అన్నది తల్లి.

"కూర్చో నివ్వు. మనకోసం వాళ్ళొచ్చారా, మనం వాళ్ళకోసం వెళ్ళాలా?" అంది రచయిత్రి లక్ష్మీదేవి తల్లివంక అదోలాచూస్తూ,

చూడులక్ష్మీ అంత అతిశయం పనికి రాదు" అంది తల్లి.

## డా. దానయ్య

"నువ్వారుకుంటావా నాన్నగారితో చెప్పమంటావా. నీకేం తెలుసు. ఆ వంట పని చూసుకో. వాళ్ళు రాగానే మనం వెళ్తే మనదేం గొప్ప! ఒక నాగరికతలేదు. ఒక సంస్కారం లేదు. తగుదునమ్మా అని పెద్దదాన్నిగదా అని చంపేస్తున్నావు" అంది రచయిత్రి.

కూతురు చీదరింపు మామూలే అయిపోయిందావిడకు. అదీగాకుండా భర్తకూడా ఇదే ధోరణిలో తన్ను మందలించడం చూసి, తను కాస్త తెలివితక్కువదాన్ని అన్న నిర్ణయానికొచ్చి ఇటువంటి తీసిపారేతలు పట్టించుకోవడంమానేసిందావిడ.

రచయిత్రి లక్ష్మీదేవి వెళ్తున్న తల్లి వంకే చూస్తూ మరోసారి అద్దంలో చూసుకుంది. పక్క వాటుగా చూసుకుంది. మరీ దగ్గరసా చూసుకుంది. వెనక వాటుగా చూసుకుంది. చీర నప్పింది. తృప్తిపడింది.

తనను చూసేందుకు వచ్చిన కారులో వచ్చిన వాళ్ళను గురించి ఆలోచించబోయింది. శత కోటి బోడి లింగాల్లో వీళ్ళూ వీళ్ళు. వీళ్ళను గురించి అనవసరంగా ఆలోచించి బుర్ర పాడుచేసుకోవడం దేనికి-అనుకుంది. నిన్న రాత్రి పూర్తి చేయాల్సిన కథ మిగిలిపోయింది. ఏదో కాస్త విశ్రాంతి కోసమూ మార్పుకోసమూ నాలుగు కొత్త ముఖాలు చూద్దాం-అనుకుంది

తెర తొలగించుకుని, ఫలానా సినిమాలో పెళ్ళి కూతురు నడకను అనుకరిస్తూ, వస్తూ, తెల్ల ముఖాలువేసి చూస్తున్న అయిదుగుర్నీ చూసి-"నమస్కారం" అంది రచయిత్రి.

"నమస్కారమండి" అన్నాయి అభిమానుల గొంతుకలు.

"సంతోషం" అంది రచయిత్రి.

మిఠాయి డబ్బా మీదికెక్క గంతులేస్తున్నంత కుర్రాడి ఆనందంలో వున్న అందులో ఒక పిప్పళ్ళ బస్తాలావున్న అభిమాని తనివిదీరా ఆవిడ్ని మిఠాయి డబ్బాను చూసినట్టు చూస్తూ-"మీ పుస్తకాలు చదువుతోంటే అచ్చు మీరిలా వుంటారనే నేను వూహించుకున్నానుసుమండీ" అన్నాడు.

రచయిత్రి ముఖం విప్పారింది. రచయిత్రి వెంటనే కావాలని హుందాతనాన్ని తెచ్చిపెట్టుకుని నవ్వింది.

"మీరు నా పుస్తకాలు ఏ మేం చదివారు?" అని అడిగింది ఆ అయిదుగుర్నీ ఉద్దేశించి

అయిదుగురూ వొక్కసారే పందెం వేసుకున్నట్టు చెప్పడం వల్ల సరిగా వినిపించలేదామెకు.

"ఇంత చిన్న వయసులో మీ కెంత పేరు వచ్చిందండీ. నిజంగా మీరు మేధావులు సుమండీ. ఇంత వయసులోనే మీరు అంతంత గొప్ప పుస్తకాలూ కథలూ వ్రాసేస్తున్నారంటే-మా యింట్లో నూ వున్నారు పది మంది అడమేళం ఒక్క సినిమా పాట చూసి రాసుకోలేరు. అయినా మీ కింత రాయడానికి ఎంత ప్రోపిక వుండాలి!" అంటూ జీడిపిక్కలా, తుమ్మ మొద్దులా, బొగ్గుల బస్తాలాగా వున్నవాడు

(మిగతా 21 వ పేజీలో)

(7వ పేజీ తరువాయి)

ఆశ్చర్యపోతోంటే,

రచయిత్రి అంది—"లేదండీ, నేను వ్రాసే సమయం తక్కువే పొద్దుట రెండు గంటలసేపు నాకు అభిమానులు వారం వారమూ నెల నెలా నా సీరియల్సును గురించి మెచ్చుకుంటూ వ్రాసే వుత్తరాలకే సమాధానం ఇవ్వడం సరిపోతుంది. సాయంత్రం తమ వంటి వారితో కాస్సేపు పిచ్చాపాటీ మాట్లాడాలా! భగవంతుడేదో నాకీ కళను ప్రసాదించాడు. నాకు తోచిన విధంగా నేనేదో దేశసేవ చేస్తున్నాను" అంది రచయిత్రి వినయంగా.

"ఎంతమాట!" అన్నారు ఇద్దరు.

ఇంతలో మరో నలుగురు బక్క పలుచని శరీరాల వాళ్ళు ఆ గదిలో ప్రవేశించారు. వాళ్ళూ అభిమానులేనని వాళ్ళ ముఖం చూస్తోంటే తెలుస్తోంది. ఒకతని చేతిలో పూలదండ వుంది.

"ఇది మీకు మా కానుక" అని ఆమె దగ్గరసావస్తోంటే,

"ఇలా ఇవ్వండి" అని ఆమె చేతుల్తో తీసుకుంది.

"మీరు మరోలా అనుకోకపోతే ఒక చిన్న విషయం అడగొచ్చా?" పిప్పళ్ళ బస్తాలావున్న అభిమాని అడిగాడు.

రచయిత్రి లక్ష్మీదేవి అడగమన్నట్టు తలవూపింది.

"మీరు సెక్సు కథలు ఎందుకు వ్రాయకూడదు. అవి ఇంకా చాలా పేరొస్తాయి. ఈ మధ్య అభినేత్రి, సింగారం, ప్రణయం అనే రకం పత్రికలొస్తున్నాయి. వాటిని చాల మంది చదువుతున్నారు. వాటిల్లో కూడా వ్రాస్తే, అవి చదివే వాళ్ళకు కూడా మీరు తెలుస్తారు."

రచయిత్రి నిజమేనంది.

"మీరు ఇంత వ్రాశారుకదా ఇంత పేరు వస్తోంది గదా ప్రభుత్వం మీకేదయినా బిరుదెందుకివ్వగూడదు?" బక్క పల్చటి అభిమానుల్లోంచి ఒకాయన అడిగాడు.

రచయిత్రి సమాధానం చెప్పబోయింది.

ఇంతలో మరోఅతను అన్నాడు-"నాకు మీసాల చక్రధరరెడ్డి అని ఒకడు తెలుసు. చాల మంచి విమర్శకుడులెండి. మిమ్మల్ని ఒక సారి పాఠకులికి ఏదయినా పత్రిక ద్వారా పరిచయం చెయ్యాలంటున్నాడు" అన్నాడు

"వోహో అతనా!" అంది రచయిత్రి.

'మీకుతెలుసాండీ?' పిప్పళ్ళబస్తాపక్కన కూర్చున్న ఎర్రషర్టు అభిమాని అడిగేడు.

"మా నాన్నగార్ని అడిగాడట నన్ను పరిచయం చేస్తానని మానాన్నగారు నాకేదయినా కనీసం పద్మశ్రీగానీ, లేకపోతే ఎకాడమీ ప్రైజయినా రాకుండా అటువంటి వేమీ పనికిరావట" అంది రచయిత్రి.

"ఎకాడమీ ప్రైజు కావాలంటే ఎవరయినా మీ సమర్థతను గురించి వారికముందు చెయ్యాలి ఏ ఆడ పార్లమెంటు మెంబర్నన్నా పరిచయం చేసుకోండి. లేకపోతే ఒక పుస్తకం అంకితం చెయ్యరాదండి" అన్నాడు టైటుప్యాంటు వేసుకున్న అభిమాని.

కాని కొత్తగా వచ్చిన అభిమానుల్లో వొకడు ఆమె దృష్టిని బాగా ఆకర్షించుకున్నాడు. అతనన్నాడు—"ఆ మీసాల చక్రధరరెడ్డి చాల చచ్చురకం విమర్శకుడండీ. వాడి ముఖం వాడికేం చాతనవును. మా బాబాయి కాలేజీలో ఇంగ్లీషు లెక్చరరు. ఆయన బ్రహ్మాండంగా పరిచయం చేయగలడు. ఆయన వ్రాసినది ఒకసారి ఎన్‌కౌంటర్ ఇంగ్లీషు మ్యాగజైనులో పడింది కూడా"

"నువ్వేమిటయ్యా మహాగొప్ప. ఏదిఏమయినా మీసాల చక్రధరరెడ్డిచే. రచయిత్రిగారిని పాఠకులకు పరిచయం చేస్తాం" అన్నాడు పిప్పళ్ళబస్తా.

"అంతగట్టిగా మాట్లాడితే మేమేవొక ఆడాళ్ళ పత్రికనుపెట్టి రచయిత్రి లక్ష్మీదేవిగారిని సంపాదకురాలిగా చెయ్యగలం. ఏరా భుజంగం కారేసుకెళ్ళి ఒక స్త్రీల వార పత్రికొకటి ప్రారంభించమని చెప్పిరా" అన్నాడు ఎర్రషర్టు.

దాంతో కొత్తగా వచ్చిన బక్కపలుచని శరీరాల వాళ్లు తగ్గారు అయినా వోటమిని వొప్పుకోలేరు అంచేత,

"మా మేనమామ సినిమా ప్రొడ్యూసరు నేను గట్టిగా తల్చుకుంటే లక్ష్మీదేవిగారు బాల్యవింతంతువుల్ని గురించి వ్రాసిన పేరొచ్చిన కథను ఒక సినిమాతీయించెయ్యగలను" అన్నాడు అతనే పూలదండ తెచ్చినతను.

"చాల్చాలు వూరుకోవయ్యా మేము తల్చుకుంటే లక్ష్మీదేవిగారినే సినిమాలో హీరోయిన్ వేయించగలం, సిన్మాస్టారయి కథలు వ్రాసినట్టు, కథలు వ్రాసి సిన్మాస్టారవుతుంది లక్ష్మీదేవిగారు..." పిప్పళ్ళ బస్తా గొంతు వాగ్యుద్ధంలో సాటిలేనిది.

అబ్బ సినిమాస్టారు! సినిమాస్టారయితే ఎన్ని సన్మానాలు జరుగుతాయి! అందుకు కాదూ తన ఫోటోజనిక్ శరీరాన్ని గమనిస్తారని కాదూ తన ఫోటోను అట్ట వెనక వడక కుర్చీలో కూర్చునీ గార్డెనులో కూర్చునీ తీయించుకుంటుంది! అబ్బ ఎంత బావుండును తను సిన్మాస్టారయితే! పోనీ తననొక సిన్మా దర్శకత్వం వహించమన్నా బాగుండును.

రచయిత్రికి వొళ్ళంతా పులకరిస్తోంది తనకు రాబోయే కీర్తిని తల్చుకుంటోంటే. తన అభిమానులు ఎంత సాహసులు! తన అభిమానులు ఎంత డబ్బున్నవాళ్ళు! ఎంత పలుకుబడిగలవాళ్ళు! ఈ జీవితానికి ఈ అపూర్వానందం చాలు తనకు! కాని, అభిమానులు తనకోసం. తన మీద వున్న అభిమానం కొద్దీ, తన నొక అద్వితీయగా చేయడం కోసం సుందోప సుందుల్లా కొట్లా

చుక్కాని మీకొక నవ్వులగని

డడమే ఆమెకు నచ్చలేదు. వీళ్ళంతా కలిసి సంప్రీభావంగా వుండి తన కోసం పాటుబడితే ఎంత బావుండను.

నాన్నగారు వుంటే ఈ సన్నివేశాన్ని ఎంత బాగా మళ్ళించి వుండేవారో కదా! కనీసం అన్నయ్యయినా ఏదోవొక చక్కటి మెలికను తిప్పగలడు తనంతతను నా కథను మీరే సినిమా తియ్యండి అని ఏలా అనేది. అయినా వీళ్ళ పట్టుదలలు ముదిరి కనీసం ఇప్పటికి ఇది సరిపెట్టుకుందును— వీళ్ళిద్దరూ చెరో కథాసినిమా తీయగూడదూ. వెంకటేశ్వరస్వామీ నీకు పదోవంతు నా కొచ్చే సినిమా ఆదాయం సమర్పిస్తాను. నీ కృషి నువ్వుచెయ్యి. నువ్వు వాళ్ళ బుర్రల్లో ప్రవేశించి అలా నా కథ మీద మక్కువ కల్పించు. ఆ మాత్రం ఈ స్త్రీకి సాయం చెయ్యి స్త్రీ ఇన్నాళ్ళూ సమాజంలో అణగదొక్క బడింది. ఈ అభివృద్ధి నిరోధకుల నుండి స్త్రీ బయటపడాలంటే నీలాంటి కలియుగ పురుషుడి సహాయం తప్పక కావాలి. నీకు పదోవంతు సమర్పించుకుంటా."

"రచయిత్రిగారు కళ్ళు మూసుకున్నారు" అన్నాడొక అభిమాని.

"ఉష్ అరవకు. ఆవిడ ఏదో ప్లాటుకు కథ ఆలోచిస్తున్నారల్లే వుంది" అన్నాడు మరొకడు.

"పొద్దుట పాలవాడు రాలేదు." రచయిత్రి విచారాన్ని వ్యక్తం చేసింది మాటల్లో.

అభిమానుల్లో వొక్కడికి మాత్రమే అర్థమయింది

"అయ్యో ఎంతమాట! మేం కాఫీలు తాగే వచ్చాం మాకు మర్యాదలేమిటి మా మొహం!" అన్నాడు

రచయిత్రికి అలవని వినయం వచ్చింది.

రచయిత్రి పైట సర్దుకుంది. రచయిత్రి ఒకసారి పైటను వేసుకోబోయివదిలేసింది మళ్ళీ ఒయ్యారంగా సరిచేసుకుంది.

ఎవ్వరూ ఏమి మాటాడడం లేదు. చివరకు అందులో వొకడన్నాడు "యింకా తరాల వాళ్ళు మీ రచనల్ని, చదివి తెగ మెచ్చుకుంటారు లెండి."

రచయిత్రి పొగడ్తను అందుకున్నట్టు నవ్వింది. పళ్ళను పెదాల్తో దాచుకుంది. పక్కపళ్ళు ఆవిడకు కొస్త వంకర.

రచయిత్రి మనసు బాగోలేదు. సినిమాకు దేనికయినా వెళ్ళాలని వుంది. అన్నయ్య రాలేదింకా ఆఫీసు నుంచి.

కాస్సేపు నిశ్శబ్దం తర్వాత— "మరి మేము వెడతామండీ" అన్నారు ముందు వచ్చిన నలుగురూ.

"మళ్ళీ ఎప్పుడయినా రండి. మీకు నచ్చిన నా నవలల్ని గురించి చర్చిద్దాం" అంది రచయిత్రి.

"మళ్ళీసారి వచ్చినప్పుడు మాట్లాడదాం లెండి" అన్నారు వాళ్ళు, తర్వాత వచ్చిన నలుగురివంకా కొరకొరాచూస్తూ.

తర్వాత వచ్చిన నలుగురూ కూడా వెళ్ళేందుకు లేచారు.

"మీరూ వెళ్ళిపోతారా? కాస్సేపు వుండరూ?" అంది రచయిత్రి.

"రేపు వస్తామండి. ఇంకా మా వాళ్ళు కొందరు మిమ్మల్ని చూడాలంటున్నారు" అన్నాడు దండ తెచ్చినతను. అతనిలో సంతోషం బాగా పోయింది

"సరే" అంది రచయిత్రి కుర్చీలోంచి. లేద్దామనిపించిందిసాగనంపేందుకు రెండడుగులు వేసేందుకు. కాని, లేచి మళ్ళీ కూర్చుంటే చీర మడతలు చెరుగుతాయి.

కాని బయటకు వెళ్ళిన ఆ రెండు ముఠాలూ ఇంకాస్పర్థపడుతున్నట్టు వినబడింది ఆమెకు

ఆఫీసు నుంచి వస్తున్న వాళ్ళ అన్నకు వినీ వినపించకుండా వినబడ్డాయి — ఆ రంభను హీరోయిను చేసి శతదినోత్సవాలు ఆడించు, అని వొకళ్ళంటే; ఆ కథను సిన్మా తీయించి మీ మామకు రాదిప్ప ఒకటి కొనిపెట్టు, అని మరోళ్ళంటున్నారు. రచయిత్రి అన్నకు బయటి వాళ్ళ విషయాలేమి పట్టవు.

"రా రా అన్నయ్యా నీ కోసమే చూస్తూంట. బోరు కొడుతోంది. సినిమాకు పోదాం" అంది రచయిత్రి.

"కాని ఒక్క వూచీమీద. ఆ సన్నివేశాల్నీను నవలల్లో రాస్తే నేను అందరికీ చెప్పేస్తా. మరి అంత అలా వ్రాస్తే ఎవళ్ళన్నా కనిపెట్టేస్తే ఇన్నాళ్ళూ పేరంతా మట్టికొట్టుకుపోతుంది సరిగదా సంపాదన తగ్గిపోతుంది." వాపోతున్నాడు అన్నయ్య.

"అలాగేగాని అస్తమానూ అనుకురా బాబూ ఎవరయినా వినిపోతారు" అంది రచయిత్రినెమ్మదిగా దగ్గరగావెళ్ళి.

---

# మంచి భార్యలెలా వుండాలి?

(8 వ పేజీ తరువాయి)

మగవాడికి కావలసింది-తను ఇబ్బంది పడ్డా తన వెనక వాళ్ళు సుఖపడాలని. కాని ఎంత సంపాయించి తెచ్చినా, భార్యాపిల్లలూ జిడ్డోడుతూ కనిపిస్తోంటే సహించలేడు: ఉన్నంతలో కడిగిన ముత్యంలా వున్న భార్యనూ పనస తొనల్లావున్నపిల్లన్నీ చూస్తోంటే మగాడికి ఉత్సాహం వస్తుంది. ఇంకా ఏదో సాధించాలనీ సుఖపెట్టాలనీ చూస్తాడు.

కొన్నిసార్లు కష్టాలు సంభవిస్తాయి. సీత, దమయంతి, సావిత్రి, శకుంతల, సుమతి వగైరాల కష్టాలతో పోల్చుకోండి. అలాపోల్చుకుంటే మీ కష్టాలు ఒక కష్టాలు అనిపించవు ఎప్పుడూ మంచి రోజులు ముందే వుంటాయి. ఇవ్వాళ కష్టాలు తాత్కాలికమే కష్టాల్లో ఉన్నప్పుడు మగడికి అండగా నిలబడ్డ ఆడదే ఆడది. సీత పధ్నాలుగేళ్ల శ్రీరాముడితో వనవాసం చేసింది. దమయంతి కార్చిచ్చుల్లోపడి తిరిగింది. సావిత్రి ఘోరనరకాన్ని అనుభవించింది. శకుంతల మూడువంతుల జీవితం అరణ్యవాసమే, సుమతి పడ్డకష్టాలు ఏ ఇల్లాలికి తెలియవు! మీ కొచ్చే కష్టాలయినా ఆర్థిక సంబంధమైనవే బస్.. ఆర్థిక ఇబ్బందులు ఇవ్వాళ కాకపోతే రేపయినా చక్కబడతాయి. మన దేశమే ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో పడి, నెమ్మదిగా గట్టెక్కుతోంది— బాధ్యం లేదూ!

నీకోసమే నేనూ సీతాడిదే లోకమూ అన్నట్టూ వుండే భార్యపిల్ల మగవాడువింత సంతృప్తి పడతాడో!

మీకు ఇష్టమని ఈకూర చేశాను.